



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం, జనవరి 6, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## రైతు భరోసా.. బోగస్

- స్థానిక ఎన్నికల తర్వాత ఇదీ ఇవ్వరు
- రాష్ట్రంలో 14 శాతం కమీషన్ ప్రభుత్వం
- ఇద్దరు, ముగ్గురు మంత్రులకైతే అదే పని
- మోసాల్లో కాంగ్రెసకు గురువు కేసీఆరే
- కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు



## గురుకుల విద్యార్థుల ప్రయోజనాలే ముఖ్యం

ఆర్థిక ఇబ్బందులున్నా కాస్మెటిక్ చార్జీలు పెంచాం: భట్టి



# ఏపీ, తెలంగాణ కలిసి ప్రపంచంతో పోటీపడాలి

- సమస్యలుంటే చర్చించుకుని పరిష్కరించుకుందాం
- ఐటీ, ఫార్మాల్లో అత్యున్నత స్థాయిలో తెలుగువారు
- హాలీవుడ్‌తో పోటీ పడుతున్న తెలుగు సినిమా రంగం
- గతంలో జాతీయ రాజకీయాల్లో కీలకంగా తెలుగునేతలు
- ప్రస్తుతం అటువంటి ప్రభావం చూపలేకపోతున్నాం
- సైబరాబాద్‌తో ఐటీని చంద్రబాబు అభివృద్ధి చేస్తే..
- దానిని వైఎసఆర్ మరింత ముందుకు తీసుకెళ్లారు
- ప్రపంచంలోని తెలుగువారు పెట్టుబడులు పెట్టండి
- సింగిల్ విండోలో అనుమతులిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రపంచ తెలుగు సమాఖ్య ముగింపు సభలకు హాజరు

హైదరాబాద్, జనవరి 5 : తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు పోటీ అని చాలామంది అంటుంటారని, కానీ.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కలిసి ప్రపంచ దేశాలతో పోటీపడేలా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆ దిశగా ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ, తెలంగాణ పోటీ పడే కన్నా.. రెండు రాష్ట్రాలు కలిసి అభివృద్ధి పథం వైపు నడిస్తే కచ్చితంగా ప్రపంచంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రాలుగా రాణిస్తాయని పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య ఏమైనా సమస్యలున్నా.. చర్చించుకుని పరిష్కరించుకుందామని అన్నారు. దేశాల మధ్య యుద్ధాలు తలెత్తినప్పుడు కూడా చర్చల ద్వారా పరిష్కారమైన సందర్భాలున్నాయని, రాష్ట్రాల మధ్య సమస్యలను పరిష్కరించుకోడానికి

(మిగతా 2వ పేజీలో)

## రైతు భరోసా కుదింపు వంచనే: కేటీఆర్

ఏటా రూ. 15 వేలిస్తామని రూ. 12 వేలకు కుదిస్తారా?

రైతాంగానికి రేవంత్ తీరని ద్రోహం చేశారు: కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణ రైతాంగానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరని ద్రోహం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువు చేశారని మండిపడ్డారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ రైతుభరోసా సాయాన్ని ఎకరానికి ఏటా రూ. 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి చివరకు రూ. 12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమేనని దుయ్యబట్టారు. తెలంగాణ రైతాంగం ఈ ద్రోహాన్ని క్షమించదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ చేసిన మోసాన్ని గ్రామగ్రామాన ఎండగట్టేందుకు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతోపాటు రైతులు కూడా నిరసనల్లో పాల్గొనాలని కోరారు.

**నాడు బిచ్చం అన్నావు.. నేడు ముష్టి వేస్తున్నావా?**

'ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టిన కేసీఆర్ రైతులకు ఏటా రూ. 10 వేలు ఇస్తే దాన్ని రేవంత్ 'బిచ్చం'అన్నాడు. మరి నువ్వు ఇప్పుడు పెంచిన మొత్తం మాటేమిటి? రైతులకు ముష్టి వేస్తున్నావా? తెలంగాణ ప్రజలకు కష్టమొస్తే

(మిగతా 2వ పేజీలో)

# నేడు ఏసీబీ ముందుకు కేటీఆర్!

- 'ఫార్ములా-ఈ రేసు'కేసు విచారణకు హాజరుకానున్న మాజీ మంత్రి
- కేటీఆర్ ఆదేశంతో నిబంధనలకు విరుద్ధంగా ఓ విదేశీ సంస్థకు రూ.54.88 కోట్లు చెల్లించినట్లు ఆరోపణలు
- దీనిపై సీనియర్ ఐఏఎస్ దాన కిశోర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఏసీబీ



హైదరాబాద్: ఫార్ములా-ఈ రేసుకు సంబంధించిన కేసు దర్యాప్తులో భాగంగా ఏసీబీ అధికారులు మున్సిపల్ శాఖ మాజీ మంత్రి కె. తారక రామారావును విచారించేందుకు సిద్ధమయ్యారు. సోమవారం ఉదయం 10:30 గంటలకు తమ ముందు విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు ఈ నెల 3న ఏసీబీ అధికారులు సమన్లు జారీ చేయడం తెలిసిందే. ఈ మేరకు కేటీఆర్ ఏసీబీ ఎదుట విచారణకు హాజరుకానున్నారు. హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేసు నిర్వహించిన యూకే సంస్థ ఫార్ములా-ఈ ఆపరేషన్స్ లిమిటెడ్ (ఎఫ్ఈఓ)కు

(మిగతా 2వ పేజీలో)

# కుంభమేళాకు 13 వేల రైళ్లు

- 40 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా..
- జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు నిర్వహణ
- ప్రయాగరాజ్‌లో 18 వేల మంది ఆర్‌పీఎఫ్ సిబ్బంది మోహరింపు
- మేళాకు బాంబు బెదిరింపు.. బిహార్‌లో ఒకరి అరెస్టు









# శ్రీ ఆది మహావిష్ణు దేవాలయంలో 9వ వార్షిక బ్రహ్మోత్సవాలకు అంగరంగ వైభవంగా ఏర్పాట్లు

**జనవరి 7 నుంచి బ్రహ్మోత్సవాలు**
**ప్రారంభం 5 రోజులపాటు పూజా కార్యక్రమాలు**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం, దేవలమ్మ నాగారం గ్రామంలోని శ్రీ ఆది మహావిష్ణు దేవాలయంలో జరిగే 9 వ వార్షిక బ్రహ్మోత్సవాలకు, దేవాలయ రాజగోపుర శిఖర ప్రతిష్టాపన మహోత్సవానికి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు సిద్ధం చేశారు, రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా శ్రీ ఆది మహావిష్ణు దేవాలయ కమిటీ అధ్యక్షులు వరకాంతం జంగారెడ్డి, ఉపాధ్యక్షులు బొమ్మ బిక్షం, ప్రధాన కార్యదర్శి గట్టు సుధాకర్, కోశాధికారి కోయిగుర బాబు కమిటీ సభ్యులు ఏర్పాట్లను సిద్ధం చేశారు, ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా: రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ముఖ్య అతిథులు: భువనగిరి పార్లమెంటు సభ్యులు చమల కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బొక్క భీమిరెడ్డి మల్ రెడ్డి యాద రెడ్డి పలు మండలాల తాజా మాజీ, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు

## రైతు భరోసా.. బోగస్: కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్, జనవరి 5 : రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డుల పేరిట మరో సారి మోసగించేందుకు కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నిస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెసకు బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆరే గురువు అని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులే కాంగ్రెస్ సర్కారులో కొనసాగుతున్నరని, గత పదేళ్లలో బీఆర్ఎస్ ఎలా మోసం చేసిందో... ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే చేస్తోందని దుయ్యబట్టారు. టీజీఐఐసీ భూములు తనఖా పెట్టి రూ.10వేల కోట్లు అప్పు తెచ్చారని, ఆ నిధులనే ప్రస్తుతం రైతు భరోసాకు వినియోగిస్తున్నారని తెలిపారు. ఎన్నికలకు ముందు రూ.15వేలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు రూ.12వేలు అంటున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అది కూడా ఇవ్వరని జోస్యం చెప్పారు. రైతు భరోసాను బోగ్‌సగా మార్చిన ఘనత కాంగ్రెస్ సర్కార్‌దేనని దుయ్యబట్టారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నెలా రూ.10వేల కోట్లు అప్పు తెస్తోందని, రాష్ట్రాన్ని మరో శ్రీలంకను చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో 14శాతం కమీషన్ సర్కార్ నడుస్తోందని, ఇద్దరు–ముగ్గురు మంత్రులకైతే అదే పనిగా మారిందని ధ్వజమెత్తారు. ఏడాది వ్యవధిలో ఏ గ్రామ పంచాయతీకి ఏ పథకం కింద ఎన్ని నిధులు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని, కాంగ్రెసకు దమ్ముంటే ఇదే అంశం అజెండాగా పంచాయతీ ఎన్నికలకు వెళ్దామని సవాల్ విసిరారు. కేసీఆర్ అంటేనే విశ్వాసఘాతకుడని సంజయ్ మండిపడ్డారు. ఫాం హౌజ్‌లో ఉండేవారికి, ప్రజల సమస్యలు పట్టించుకోనివారికి విపక్షనేత హోదా ఎందుకు? ఆ పదవి హరీశ్‌కో, బీసీ నేతలైన గంగుల, తలసానికో లేదా మరో నేతకో ఎందుకు ఇవ్వరు? అని నిలదీశారు. రైతు భరోసా కింద 12వేలే ఇస్తామని ప్రకటించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్‌రెడ్డి పేరు పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు అరుణ ప్రకటించారు. ఆ ప్రాజెక్టులో జైపాల్‌రెడ్డి పాత్ర ఏముందని ఆయన పేరు పెడుతున్నారని నిలదీశారు. పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల కోసం తన తండ్రి చిట్టెం నర్సిరెడ్డి పోరాటాలు చేశారని తెలిపారు. కాగా, రాష్ట్రంలో కోతల ప్రభుత్వం నడుస్తోందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ కె.లక్ష్మణ్ మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతోందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.

## రైతు భరోసా కుదింపు వంచనే: కేటీఆర్




వెంటనే వస్తానని రాహుల్ గాంధీ అన్నారు. రేవంత్‌రెడ్డి చేసిన మోసంతో తెలంగాణ ప్రజలు కష్టాల్లో ఉన్నారు. మరి రాహుల్ గాంధీ ఎక్కడ? ఇచ్చిన మాట తప్పడమే ఇందిరమ్మ రాజ్యమా? రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. రేవంత్ రైతాంగానికి తీరని ద్రోహం చేసినందుకు తెలంగాణ ప్రజాక్షేత్రంలో ముక్కు నేలకు రాయాలి. నమ్మించి నయవంచన చేసినందుకు రాహుల్ గాంధీ 70 లక్షల మంది రైతులకు క్షమాపణలు చెప్పాలి. మేనిఫెస్టోలో రైతులకిచ్చిన ప్రధాన హామీని నిలబెట్టుకోనందుకు ముఖ్యమంత్రి ముందుగా రాష్ట్ర రైతాంగం ముందు లెంపలేసుకోవాలి. కాంగ్రెస్ నాయకులు రైతుభరోసాపై మాట మార్చినందుకు ప్రజాక్షేత్రంలో ముక్కు నేలకు రాయాలి. కేసీఆర్ రైతుబంధుగా నిలిస్తే రేవంత్ రాబందుగా మిగులుతారు. హార్టికల్చర్ రైతులకు రైతు భరోసా ఇస్తారా ఇవ్వరా? ఉద్యోగులకు భూమితో సంబంధం లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గండం దాటేందుకు రైతు భరోసాపై ప్రకటన చేశారు. ఎన్నికల తరువాత ఎత్తేసే కుట్ర జరుగుతుంది. రైతుబంధు పథకం ఉండాలా వద్దా అనేది రైతులు నిర్ణయం తీసుకోవాలి'అని కేటీఆర్ పేర్కొన్నారు. 'రాష్ట్రం దివాలా తీసిందని రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారు. దివాలా తీసింది తెలంగాణ రాష్ట్రం కాదు.. దివాలా తీసింది రేవంత్‌రెడ్డి మెదడు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది ఆయనే. రాష్ట్రానికి ఆర్థిక ఇంజన్‌గా ఉన్న హైదరాబాద్‌లో హైడ్రా, మూసీ పరిధిలో కూల్చివేతల వల్ల రియల్ ఎస్టేట్ పడిపోయింది. సంవత్సరంలో రూ. లక్షా 38 వేల కోట్ల అప్పు చేశారు. 2014లో రెవెన్యూ మిగులు రూ. 369 కోట్లతో మాకు ప్రభుత్వాన్ని అప్పగిస్తే 2023లో రూ. 5,943 కోట్ల రెవెన్యూ మిగులుతో మేం రాష్ట్రాన్ని అప్పగించాం. అప్పుల పేరుతో రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అన్యాయం చేస్తున్నారు'అని కేటీఆర్ విమర్శించారు. ఉమ్మడి ఏపీలోనే ఉద్యోగుల పరిస్థితులు బాగుండేవంటూ రేవంత్‌రెడ్డి తెలంగాణను కించపరిచారని కేటీఆర్ ఆరోపించారు. దేశంలో బీఆర్ఎస్ పాలనలో అత్యధిక జీతాలు ఇచ్చిన తెలంగాణ రాష్ట్రం గురించి రేవంత్ అవమానకరంగా మాట్లాడారని దుయ్యబట్టారు.

# కుంభమేళాకు 13 వేల రైళ్లు

**40 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా.. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు నిర్వహణ**
**ప్రయాగరాజ్‌లో 18 వేల మంది ఆర్‌పీఎఫ్ సిబ్బంది మోహరింపు.. మేళాకు బాంబు బెదిరింపు.. బిహార్‌లో ఒకరి అరెస్టు**

ప్రయాగరాజ్, జనవరి 5: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగనున్న జరుగనున్న మహా కుంభమేళాకు దేశవిదేశాల నుంచి 40 కోట్ల మంది వరకు వస్తారని అంచనా వేస్తున్నారు. యాత్రికులు, భక్తులను చేరవేసేందుకు రైల్వే శాఖ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. 50 రోజులపాటు 13 వేల రైళ్లు నడపాలని నిర్ణయించింది. వీటిలో పది వేలు రెగ్యులర్ సర్వీసులు కాగా.. మూడు వేలు ప్రత్యేక రైళ్లు. మేళా జరగడానికి 2–3 రోజుల ముందు.. ఆ తర్వాత 2–3 రోజుల వరకు రైళ్లు నడుస్తాయి. అలాగే పవిత్ర పుణ్య క్షేత్రాలను కలుపుతూ 560 రింగ్ రైళ్లు నడుపనుంది. ప్రయాగరాజ్–అయోధ్య–వారాణసీ–ప్రయాగ్‌రాజ్, ప్రయాగరాజ్–సంగమ్ ప్రయాగ్–జాన్‌పూర్–ప్రయాగ్–ప్రయాగరాజ్, గోవింద్‌పురి–ప్రయాగరాజ్–చిత్రకూట్–గోవింద్‌పురి, ఝాన్సీ–గోవింద్‌పురి–ప్రయాగరాజ్–మాణిక్‌పూర్–చిత్రకూట్–ఝాన్సీ మార్గాల్లో వీటిని నడుపుతారు. ప్రయాగరాజ్ ప్రాంతంలోని మొత్తం 9 రైల్వే స్టేషన్లలో 560 టికెట్ కౌంటర్లను కూడా రైల్వే ఏర్పాటుచేస్తోంది. భక్తులు లక్షలాదిగా తరలిరానున్న నేపథ్యంలో రైల్వే రక్షణ దళం (ఆర్‌పీఎఫ్), రాష్ట్ర రైల్వే పోలీసుకు చెందిన 18 వేల మందికిపైగా సిబ్బందిని మోహరిస్తున్నట్లు ఉత్తర మధ్య రైల్వే జీఎం ఉపేంద్ర వెల్లడించారు. ప్రయాణికులకు వైద్య సేవలు అందించడానికి ఆక్సిజన్ సిలిండర్లు, కాన్సంట్రేటర్లు, ఈసీజీ యంత్రాలతో ప్రయాగరాజ్ జంక్షన్‌లో అబ్జర్వేషన్ రూంను ఏర్పాటు చేశామన్నారు.

### ఉగ్ర బెదిరింపు..

మహాకుంభమేళాకు ఆదివారం బాంబు బెదిరింపు వచ్చింది. ఉగ్ర దాడిచేస్తానని, వెయ్యి మందిని చంపుతానని సోషల్ మీడియాలో పోస్టుచేసిన ఆయుషకుమార్ జైస్వాల్‌ను మహాకుంభ్ పోలీసులు అరెస్టు చేశారు. ఇతడు విద్యార్థి. బిహార్‌లోని షాదీజంగ్ వాసి. ఇన్‌స్టాగ్రాంలో నాసిర్ పఠాన్ అనే నకిలీ పేరుతో ఈ బెదిరింపు పోస్టు పెట్టి నేపాల్ పారిపోయాడు. తన పక్కింటిలోని నాసిర్ పఠాన్‌ను ఇరికించేందుకే ఆయుష్ ఆ పేరుతో పోస్టు పెట్టినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

### మేళా జరిగేది వక్ఫ్ భూమిలో!

తమ వక్ఫ్ భూమిలో మహాకుంభమేళా జరగబోతోందని అఖిల భారత ముస్లిం జమాత్ అధ్యక్షుడు మౌలానా షహబుద్దీన్ రజ్వీ బరేల్వీ తెలిపారు. వక్ఫ్ భూమిలో ఇంతటి ఉత్సవం నిర్వహించేందుకు అనుమతించి ముస్లింలు తమ విశాల హృదయాన్ని చాటుకున్నారని.. హిందువులు కూడా ఇచ్చిపుచ్చుకునే రీతిలో ఈ కార్యక్రమానికి తమను అనుమతించాలని



అన్నారు. ఆయన వ్యాఖ్యలపై హిందూ మహాసభ మండిపడింది. పాకిస్థాన్ ప్రేరిత మౌలానాను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేసింది. మహాకుంభ్‌ను ఆటంకపరచడానికి ఆయన ఈ వ్యాఖ్యలు చేస్తున్నారంది.

### అణువిపత్తును ఎదుర్కొనేందుకు శిక్షణ

మహా కుంభమేళా సందర్భంగా రసాయన, అణు విపత్తులు చోటుచేసుకుంటే ఎదుర్కోవడానికి యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. సిబ్బందిని అందుకు సన్నద్ధం చేసేందుకు గత శుక్రవారం ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చింది. యూపీ విపత్తు నిర్వహణ అథారిటీ (యూపీఎసడీఎంఏ), కేంద్రప్రభుత్వం, అణుశక్తి విభాగం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని అథారిటీ ఉపాధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ యోగేంద్ర డిమ్రీ ప్రారంభించారు. సంబంధిత సాధనాల ప్రదర్శనతో పాటు విపత్తు నిర్వహణలో కొత్త సాంకేతికతలు, రసాయన ప్రమాదాలపై సత్వర స్పందన, సురక్షిత సహాయ కార్యక్రమాలు, వైద్యసాయం మొదలైనవాటిపై వివిధ శాఖలకు చెందిన సుమారు 400 మందికి శిక్షణ ఇచ్చారు.



## స్థానిక నామినేటెడ్ పదవుల్లో 30-40% మనకే రావాలి!

**అలా కేటాయింపులు జరిగేలా చూడండి**
**ప్రతి ఎమ్మెల్యేనూ ఐదుగురు సీనియర్లు కలవాలి**
**జనసేన నేతలకు అగ్రనాయకత్వం సూచన**

అమరావతి, జనవరి 5 : ప్రైమరీ, అగ్రికల్చర్ కో–ఆపరేటివ్ సొసైటీలు, మార్కెట్ యార్డుల్లో పార్టీకి గౌరవప్రదమైన స్థానాలు దక్కేలా చూసుకోవాలని. కనీసం 30–40 శాతం సీట్లు కేటాయించేలా చూడాలని జనసేన అగ్రనాయకత్వం పార్టీ జిల్లా అధ్యక్షులను ఆదేశించింది. పార్టీ అగ్రనాయకులు ఆదివారం ఉదయం జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు తదితరులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులకు కీలక సూచనలు చేశారు. ప్రతి నియోజకవర్గంలో ఐదుగురు జనసేన కీలక నేతలు స్థానిక ఎమ్మెల్యేల వద్దకు వెళ్లాలని.. నామినేటెడ్ పోస్టుల్లో పార్టీకి గౌరవప్రదమైన స్థానాలు కేటాయించాలని కోరాలని సూచించారు. ఏదైనా నియోజకవర్గంలో ఎమ్మెల్యే నుంచి స్పందన సరిగ్గా లేకపోతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల పాటు రాష్ట్రాభివృద్ధి, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టామని.. ఇప్పుడు పార్టీ బలోపేతానికి అందరం కలిసి పని చేయాలని సూచించారు. ముఖ్యంగా ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో ఎలాగైతే కేడర్ పని చేసిందో.. సర్పంచ్ ఎన్నికల్లో కూడా అలాగే పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపిచ్చారు. కొంత మంది నాయకులు క్షేత్రస్థాయి సమస్యలను అగ్రనాయకుల దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని నియోజకవర్గాల్లో జనసేన నాయకులకు, కేడర్‌కు గుర్తింపు ఇవ్వడం లేదని, 10 శాతం పనులు కూడా జరగడం లేదని చెప్పారు. ముఖ్యంగా గోదావరి జిల్లాలు, రాయలసీమ జిల్లాల నాయకులు ఈ విషయాన్ని ప్రస్తావించారు. అగ్రనాయకులు స్పందిస్తూ.. కేడర్ నిరాశ చెందకుండా ధైర్యం చెప్పాలన్నారు. ముందుగా కమిటీలు ఏర్పాటు చేసుకుని, తాము చెప్పిన విధంగా ఎమ్మెల్యేల వద్దకు వెళ్లాలని.. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే నాయకత్వం దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు.



## వైసీపీ అక్రమాలపై త్వరలోనే యాక్షన్!

**ప్రస్తుతం విచారణ జరుగుతోంది: లోకేశ్**

విశాఖపట్నం, జనవరి 5 : గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అక్రమాలపై ప్రస్తుతం విచారణ జరుగుతోందని రాష్ట్ర ఐటీ, విద్యా మంత్రి లోకేశ్ చెప్పారు. సజ్జల రామకృష్ణారెడ్డి అటవీ భూముల ఆక్రమణ, మద్యం సహా మొత్తం అక్రమాలపై విచారణ పూర్తయ్యాక త్వరలోనే 'యాక్షన్' మొదలవుతుందని తను భావిస్తున్నట్లు తెలిపారు. బుధవారం (8న) విశాఖలో ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై ఆదివారమిక్కడి కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. రుషికొండలో నిర్మించిన ప్యాలెసను ఏంచేయాలో అర్థం కావడం లేదని, రూ.700 కోట్లు దుర్వినియోగం చేశారని అన్నారు. గతంలో అక్కడున్న కాటేజీల కూల్చివేత వల్ల రూ.300 కోట్లు నష్టం వెరసి రూ.1000 కోట్లు వృథా అయ్యాయని ధ్వజమెత్తారు. ఒక ముఖ్యమంత్రి భార్య కోసం సీఎం క్యాంప్ ఆఫీసు నిర్మించడం దేశంలో ఎక్కడా లేదన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం జగన్ ప్రభుత్వం ఏంచేసిందో చెప్పాలని నిలదీశారు. ఒక్క పరిశ్రమనైనా తీసుకురాకపోగా.. ఉన్నవాటిని తరిమేశారన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి ఆర్థిక ఇబ్బందులున్న మాట వాస్తవమేనని.. అయితే ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయం అందిస్తున్నాయని చెప్పారు. ఈ కర్మాగారం ప్రైవేటీకరణ జరగదని తేల్చిచెప్పారు. 'మేం ఉత్తరాంధ్రకు ఐటీ కంపెనీలను రప్పించి విశాఖను ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దుతాం. టీసీఎస్ సెంటర్ మిలీనియం టవర్స్‌లోకి వస్తోంది. శాశ్వత సెంటర్‌కు రెండు, మూడేళ్లు పడుతుంది. ఐటీ కంపెనీలకు పెద్ద సెంటర్ నిర్మిస్తాం' అని వివరించారు. అరకు కాఫీ వ్యాపారాన్ని రూ.300 కోట్ల నుంచి రూ.3 వేల కోట్లకు పెంచుతామన్నారు. ఏజెన్సీలో గంజాయి నిర్మూలనకు ఈగిల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు 8న ప్రధాని విశాఖ వస్తున్నారని తెలిపారు. నగరంలో ఆయన రోడ్‌షో ఉంటుందన్నారు. బహిరంగ సభకు ప్రజలంతా స్వచ్ఛందంగా హాజరుకావాలని పిలుపిచ్చారు.

## సంపద సృష్టికర్తలు ప్రధాని మోదీ, చంద్రబాబు

**: కేంద్ర సహాయ మంత్రి సోమణ్ణ**




పెనుకొండ, జనవరి 5 : ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సంపద సృష్టికర్తలని రైల్వేశాఖ సహాయ మంత్రి సోమణ్ణ పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో రూ.33.50 కోట్లతో నిర్మించిన రైల్వే ఫ్లైఓవర్‌ను ఆయన ఆదివారం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ అంటే అభివృద్ధికి మారుపేరన్నారు. చంద్రబాబు అంటే తనకు ఎంతో ఇష్టమని, ఆయన ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్నారన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో తెలుగు రాష్ట్రాల్లో రైల్వేల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. ప్రస్తుతం ఫ్లైఓవర్ నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజల చిరకాలవాంఛ నెరవేరిందన్నారు.

# ట్రాక్టర్ బ్యాటరీలు చోరీ చేసిన దుండగులు

## గ్రామ పంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీ చోరీ మరో మూడు రైతు ట్రాక్టర్ బ్యాటరీలు



కల్వకుర్తి,జనవరి 5 వార్త మిర్రర్ ప్రతినిధి:-నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామంలో అర్ధరాత్రి దొంగలు హడలెత్తిస్తున్నారు. వివరాల్లోకి వెళితే జీడిపల్లి గ్రామంలో శనివారం అర్ధరాత్రి సుమారు ఒకటి గంటల నుండి రెండున్నర గంటల మధ్యలో జీడిపల్లి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీతో సహా గ్రామానికి చెందిన మంగ శ్రీశైలం రెండు ట్రాక్టర్లకు రెండు బ్యాటరీలు,సామల రమేష్ కు చెందిన ఒక బ్యాటరీ దుండగులు చాకచక్యంగా ఎత్తుకెళ్తున్నారు.గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్ గ్రామపంచాయతీ ముందు ప్రతి రోజులానే ఉంచుతారు. మంగ శ్రీశైలం తన ఇంటి ముందు రెండు ట్రాక్టర్లను నిలిపి ఉంచాడు,సామల రమేష్ తన పని పూర్తి అయిన తర్వాత తన ట్రాక్టర్ తన ఇంటి వద్ద నిలిపి ఉండటంతో అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీ చేయడం జరిగింది.గ్రామ ప్రజలు అర్ధరాత్రి నిద్రకు ఉపక్రమించిన సమయంలో ఎవరు మెలుకువ ఉండని సమయంలో దొంగలు వారి చేతివాట చూపించారు. శ్రీశైలం,సామల రమేష్ తమ ట్రాక్టర్లు కొత్తవి దాదాపుగా నెలల క్రితమే బ్యాటరీలు కొత్తవి వేశామని అప్పుడే చోరీకి గురయ్యావని తెలిపారు. మంగ శ్రీశైలం కు చెందిన గొర్లమంద దగ్గరికి దుండగులు వెళ్లడంతో గొర్లు భయంతో మందని దాటి గ్రామంలోకి వచ్చాయని,కొద్ది సమయం వెతికి ఇంటికి తీసుకొని వెళ్ళామని తెలిపారు. గతంలో రాగి తీగ కోసం వ్యవసాయ మోటార్లకు సంబంధించిన కేబుళ్లు కాజేశారు. వరుసగా జరుగుతున్న చోరీలతో రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# అఖిల భారత యాదవ మహా సభ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీగా కొండ్రా మల్లేశ్వరి యాదవ్

### విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో యాదవులు రాణించాలి

### రాష్ట్ర సెక్రటరీగా కొండ్రా మల్లేశ్వరి యాదవ్





దేవరకొండ జనవరి 05 వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యాదవులు సంఘటితంగా హక్కుల కోసం పోరాడుతూనే ఐక్యత శంఖారావం పూరించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ కొండ్ర మల్లేశ్వరి యాదవ్ అన్నారు. ఇటీవల హైదరాబాదులో అఖిలభారత యాదవ మహాసభ నిర్వహించగా ఆమెను రాష్ట్ర కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షురాలు బొంతు శ్రీదేవి నియామకం చేశారు ఈ సందర్భంగా ఆదివారం దేవరకొండ పట్టణ వివిధ మండలాల యాదవ సంఘం ఆధ్వర్యంలో స్థానిక స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో కొండ్ర మల్లేశ్వరి యాదవ్ ను ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికల్లో యాదవుల ఆదిపత్యం బలం అత్యధిక స్థానాలు ఎంపీటీసీలు సర్పంచులు జడ్పీటీసీలు సాధించేందుకు కంకణ బదులు కావాలని తెలిపారు. రాజకీయంగా బలోపేతమైనప్పుడే వివిధ పార్టీలు సైతం యాదవులను సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వాలు పనిచేస్తాయని తెలిపారు. .ఈ కార్యక్రమంలో తిమ్మాపురం పిఎసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్ కొండ్ర మహేష్ యాదవ్ యాదవ సంఘము మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య,చందంపేట మండల అధ్యక్షులు శవ్వ నారాయణ,నేరేడుగోమ్ము మండల అధ్యక్షులు గడ్డం వెంకటయ్య యాదవ్, దేవరకొండ నగర అధ్యక్షులు బచనముని వెంకటయ్య యాదవ్ ,విద్యావంతుల వేదిక అసెంబ్లీ కన్వీనర్ నేతల వెంకటేష్ యాదవ్ ,మాజీ టౌన్ ప్రెసిడెంట్ శవ వెంకటయ్య ,మండల అధ్యక్షులు మాడెం రాములు యాదవ్ ,దిండి మండల మాజీ అధ్యక్షులు నక్క వెంకట్ యాదవ్, మాజీ ఎంపిటిసి ముత్యాల శేఖర్ ,నల్లగాసు విజయ్ కుమార్, సీత శ్రీను, ఉడుత సలేశ్వర్, గడ్డం రమేష్, జక్కుల శ్రీనివాసులు, రాజేశ్వరి

# పాలమూరు గడ్డ బీసీలకు రాజకీయ అడ్డా..

**అనేక బలమైన బీసీ నాయకులను అందించిన ఘనత పాలమూరుది**

**36 మంది ఎమ్మెల్యేలున్న ఖమ్మం,నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలలో ముగ్గురే బీసీ ఎమ్మెల్యేలా ?**

**ఇదెక్కడి సామాజిక న్యాయం ? రాజకీయంగా బీసీలపై తీవ్ర వివక్ష.. దాసు సురేశ్ - వ్యవస్థాపక అధ్యక్షులు , బీసీ రాజ్యాధికార సమితి**



వార్త మిర్రర్ మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి : 42 లక్షల పై చిలుకు జనాభాలో ఉన్న ఉమ్మ డి మహబూబ్ నగర్ జిల్లాలో మెజారిటీ జనాభా కలిగిన బీసీలు రాజకీయంగా తీవ్ర వివక్షను ఎదుర్కుంటున్నారని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.. గత 3 నెలలుగా కొనసాగుతున్న ఉమ్మడి జిల్లాల బీసీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో భాగంగా 10 వ ( చివరి ) రౌండ్ టేబుల్ సమావేశాన్ని గోనెల శ్రీనివాస్ నేతృత్వంలో ఆదివారం మహబూబ్ నగర్ టౌన్ లోని పద్మశాలీ భవన్ నందు నిర్వహించింది.. ఈ కార్యక్రమానికి బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ , పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ వీజీఆర్ నారగోని బహుజన ముక్తి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు దాసు రామ్ నాయక్ మరియు పలువురు జిల్లా వ్యాప్త సీనియర్ బీసీ నాయకులు , వివిధ కులసంఘాల నేతలు , తెలంగాణ ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. తదనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి దాసు సురేశ్ మాట్లాడుతూఉద్యమాలకు, పోరాటాలకు, ప్రజా విప్లవాలకు నిలయమైన మహబూబ్నగర్ జిల్లా కేంద్రంగా బీసీల రాజ్యాధికార ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఉద్ఘాటించారు. గతంలో పాలమూరు జిల్లాలో మాజీ సీఎం ఎన్టీఆర్ ని సైతం చిత్తరంజన్ దాస్ రూపంలో ఓడించిన ఘనత ఒక బీసీ బిడ్డకు ఉందని తెలిపారు. రాజ్యాధికారం కోసం బీసీలు చేస్తున్నది ధర్మ పోరాటమని పేర్కొన్నారు. బీసీల ఓట్లను బయటకు పోకుండా కట్టడిచేసేలా వ్యూహాలను రచిస్తామన్నారు. మహబూబ్నగర్ జిల్లాలో రాజకీయాల్లో సామాజిక న్యాయం కొరవడిందని మండిపడ్డాడు. మహబూబ్నగర్లో అత్యధికంగా 40 లక్షల పైగా జనాభా ఉండగా అందులో 80% పైన బడుగు బలహీన వర్గాలు గిరిజన తెగలు ఉండగా అధికారంలో ఇప్పటికి 80% అగ్రవర్ణాలే ఉన్నాయన్నారు. 50 శాతం బీసీ జనాభా పైబడిన మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా బిసి ప్రజా ప్రతినిధులు ప్రాతినిధ్యం కనిపించకుండా పోయిందని మండి పడ్డారు. ఆత్మగౌరవం కోసమే బీసీలు రాజ్యాధికార బాట పట్టారన్నారు..సామాజిక బాధ్యతను సినీ ఇండస్ట్రీకి సూచించిన ముఖ్యమంత్రి బీసీలకు రాజకీయ,సామాజిక న్యాయాన్ని నిర్వర్తించాలన్నారు . అన్ని మండలాల్లో, నియోజవర్గాల్లో త్వరలోనే పూర్తిస్థాయి కమిటీల నిర్మాణం గావిస్తూ .స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రాజ్యాధికారం కోసం త్వరలోనే రాష్ట్ర వ్యాప్త పర్యటన చేపడతామన్నారు. అధికారం కోసం బీసీలు తిరగబడితే అనివార్యంగా అగ్రవర్ణాలు వారి కుర్చీలు ఖాళీ చేసే రోజు ఎంతో దూరంలో లేదని వెల్లడించారు.అగ్రవర్ణాల ప్రజలు తమ వాటాను తాము అనుభవించుకుంటూనే బీసీ ఎస్సీ,ఎస్టీల, గిరిజన వాటాను కూడా అనుభవిస్తామనడం ఏ మేరకు సమంజసం అన్నారు.. ఇకపై అగ్రవర్ణాల వాటా అగ్రవర్ణాలు., అట్టడుగు వర్గాల వాటా అట్టడుగు వర్గాలు అనుభవించేలా సామాజిక న్యాయాన్ని సాధిస్తామన్నారు.. సోషల్ జస్టిస్ జేఏసీ చైర్మన్ వీజీఆర్ నారగోని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీసీల రాజ్యమేనన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంగా బీసీల రాజ్యాధికార ఉద్యమ నిర్మాణాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. రాష్ట్రంలో దేశంలో అగ్రకులాలు బీసీల వ్యాపార , రాజకీయ అవకాశాలను హరిస్తున్నాయని ఆరోపించారు .. యువత,మహిళలు రాజకీయాల్లోకి రానంతవరకు ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగుతాయని తెలిపారు.. ఈ పరిస్థితులను అధిగమించేలా ఇప్పటికే క్షేత్రస్థాయిలో బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ అన్ని జిల్లాలలో నాయకత్వ నిర్మాణాన్ని చేపట్టామని,యువ నాయకులను,మహిళలనుప్రోత్సహిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వారిని పోటీకి దింపనున్నామన్నారు. బహుజన ముక్తి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు దాసు రామ్ నాయక్ మాట్లాడుతూ 103వ రాజ్యాంగ సవరణ ద్వారా 2019లో ప్రవేశపెట్టిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ద్వారా నేడు అట్టడుగు వర్గాలకు విద్య ఉద్యోగ అవకాశాలు అందక యువత నైరాశంలోకి నెట్టబడి పరిస్థితులు దయనీయంగా మారాయన్నారు. 8 లక్షల పైబడిన సంపాదన ఉన్న బీసీ వర్గాలను క్రిమి లేయర్ గా అభివర్ణిస్తు వారిని రిజర్వేషన్లకు దూరం చేస్తూ 8 లక్షల సంపాదన ఉన్న అగ్రవర్ణ విద్యార్థులను మాత్రం కేంద్ర ప్రభుత్వం పేదవారుగా పరిగణించడం ఏ మేరకు సమంజసమన్నారు .రాష్ట్ర మహిళా నాయకురాలు .అక్కల రమా సాయిబాబా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఉపకరించే విధంగా తమిళనాడు తరహాలో రాష్ట్రంలో ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల అమలును రద్దు చేయాలని కోరారు.. బీసీలు సమర్థమైన నాయకులను తయారు చేసుకోకపోవడం, నిర్ణయాలు జరిగే అసెంబ్లీ పార్లమెంటులలో ఈ వర్గాలు లేకపోవడం వల్లనే ఇటువంటి దారుణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భారత మురళీధర్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిషోర్, పీసీసీ ముఖ్య కార్యదర్శి సంజీవ్ కుమార్ ముదిరాజ్, ప్రముఖ బీసీ నాయకులు మున్నూరు రవి ,జాతీయ ఓబీసీ మోర్చ సంతోష యాదవ్, శాంతి నాయిక్, ఎక్స్ సెంట్రల్ హాండ్లూమ్ టెక్సటైల్ మెంబర్ సారంగి వినయ కుమార్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోనెల శ్రీనివాస్, నీలి వెకట్ కిషోర్ పద్మశాలి, గణేష్ గౌడ్, ఫ్రీలాన్స్ రిపోర్టర్ బొమ్మ నరేందర్ పద్మశాలి, మహేందర్ జాంగ్రా, పురుషోత్తం రజక, కుర్మయ్య వాల్మీకి, మైత్రి యాదయ్య ముదిరాజ్, పలమూరు డెవలప్మెంట్ చైర్మన్ మున్నూరు రవి, జడ్చర్ల శ్రీనివాసులు, బడేక విశ్వనాథ్ క్షత్రియ, తల్లోజు శేఖర్ చారి, మహేష్ యాదవ్, రామచంద్రయ్య, మైత్రి రమణయ్య, కొంకరి గోపాల్, పెద్ది వెంకటేష్, వన్నాల శ్రీరాం కుమార్, ప్రియదర్శిని మహిళా చేనేత సహకార సంఘం అధ్యక్షురాలు బుదారపు సత్తెమ్మ, నంబి రాజు, సాయి, తదితరులు భారీ ఎత్తున వందల సంఖ్యలో పాల్గొనీ ఈ రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం చేశారు.





## పంచాయతీ కార్యదర్శి చాంద్ పాషా ఘన నివాళి అర్పించిన మహమ్మ దాబాద్ గ్రామస్తులు

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 5:(వార్తమిర్రర్) : నారాయణపూర్ మండల కేంద్రంలోని మహమ్మదాబాద్ గ్రామపంచాయతీ లో పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన చాంద్ పాషా సార్ తేదీ 01-01-2025 రోజున మరణించడం జరిగింది. కావున మహమ్మదాబాద్ గ్రామపంచాయతీ వద్ద ఉదయం సంతాప సభ నిర్వహించి శ్రద్ధాంజలి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల్ నాయకులు మునగల రమణారెడ్డి , మాజీ సర్పంచ్ మల్లపెల్లి ప్రముఖ రెడ్డి సునీత,గ్రామ కార్యదర్శి అమరేందర్, కాంగ్రెస్ గ్రామ శాఖ సురేష్ యాదవ్ సింగిల్ విండో డైరెక్ట్ ముత్యాల అంజయ్య, తోకల రాంరెడ్డి, ముత్యాల చంద్రయ్య గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## అలరించిన ముగ్గుల పోటీలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 5 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు వేసిన ముగ్గులు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గెలుపొందిన మహిళ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గంప ఆనందం, పట్టణ సంఘ ప్రధాన కార్యదర్శి గరిపెల్లి శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు జిల్లా లావణ్య, ప్రధాన కార్యదర్శి సిద్ధంశెట్టి స్వప్న, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోచయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్.. బీజేపీ సీనియర్ నాయకులు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోచయ్య యాదవ్ కు పలువురు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిజెపి సివిల్ సప్లై కన్వీనర్ మహంకాళీ జిల్లా సికింద్రాబాద్ తార్నాక డివిజన్ తునుకోజు శ్రీనివాస్ చారి,నాయకులు వీరన్న, ఉపేందర్ యాదవ్, బిక్షపతి యాదవ్, రామకృష్ణ, సుబ్బారావు తదితరులు పాల్గొని పోచయ్య యాదవ్ కు పుష్ప గుచ్చాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## ఏఎస్‌రావునగర్‌లో ప్రారంభమైన రాక్వెల్ షోరూం

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్ 05:కమర్షియల్ రిఫ్రిజిరేషన్ ఉత్పత్తులు,ఆధునిక యంత్రాలను అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ తయారు చేస్తున్న రాక్వెల్ ఉత్పత్తులు పారిశ్రామిక రంగంలో నూతన ఒరవడులను సృష్టిస్తుందని రాక్వెల్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ గుప్తా అన్నారు.ఏఎస్ రావు నగర్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో ఆదివారం రాక్వెల్ ఫ్రీజర్ సంస్థ హైదరాబాద్ మహానగరంలో తన ఏడవ శాఖను లాంఛనంగా ప్రారంభించారు.రాక్ వెల్ఫేర్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై,వి ఎస్ ఎంటర్ప్రైజెస్ రాక్వెల్ ఫ్రాంచైజ్ యజమాని వి.శివప్రసాద్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రీజింగ్ టెక్నాలజీలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ ఫ్రీజర్లు,వాటర్ కూలర్లు,డిస్పెన్సరీలు,మిఠాయి షోకేజిలు,బార్ రిఫ్రిజిరేషన్ యూనిట్లు వంటి శీతలీకరణ యూనిట్లను మార్కెట్ కన్నా తక్కువ ధరలకే అత్యుత్తమ నాణ్యతతో అందజేస్తున్నట్లు తెలిపారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్ నాయక్,బుడిగ వెంకటేష్




కొండమల్లేపల్లి జనవరి 05 వార్త మిర్రర్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కస్తూరిభ గాంధీ పాఠశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్.ఎఫ్.ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్ నాయక్ బుడిగ వెంకటేష్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెబాట పట్టడంతో కేజీబివి పాఠశాలలో సిబ్బంది లేక పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. విద్యారంగంలో ఎంతో గొప్ప సేవలు చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయ మైన సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఈ సమగ్ర శిక్ష ఉద్యోగులు లేకపోతే అధికారుల పని ప్రభుత్వ పని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంటుందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెబాట పట్టడంతో విద్యావ్యవస్థ కుంటుపడుతుందని అన్నారు. గతంలో ప్రతిపక్షంలో వున్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వేంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ రేషన్ చేస్తామని చెప్పిన మాటలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గుర్తుకు లేవని ప్రశ్నించారు. తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర నాయకులతో కలిసి ప్రభుత్వం చర్యలు సఫలంగా జరిపి వారిని విధుల్లోకి చేరే విధంగా ప్రభుత్వ చోరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.పంథాలకు పట్టింపులకు పోయి సమ్మె నిర్వీర్యం చేస్తే ప్రభుత్వం మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు గత 25 రోజులుగా సమ్మెకు పోవడంతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థుల చదువుకుంటూ బడిందని ప్రస్తుతం పరీక్షల సమయం విద్యార్థులకు రివిజన్ చేయాల్సిన సందర్భంలో ప్రాక్టికల్స్ షెడ్యూలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం వారితో చర్చలు జరపడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమవుతుందని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల మీద ఒత్తిడి తీసుకురావడం కోసం ఎంఈఓ లను ఇన్చార్జిఎస్ఓలను నియమించి సమగ్ర శిక్ష ఉద్యోగులను భయభ్రాంతులకు చేస్తే విద్యార్థుల చదువులు ముందు కు సాగెది ఎలా పంతాలకు పట్టింపులకు పోతే ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం లో విద్యార్థుల సంఖ్య డ్రాప్ అవుట్ తగ్గడానికి ప్రధానమైన కారణం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల సిబ్బంది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిఆర్పిలు టిఆర్టి లు అందుబాటులో లేకపోవడంతో విద్యా వ్యవస్థ ఫైలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉందని అన్నారు. తక్షణమే వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించి విద్యార్థులు నష్టపోకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళనలకు కార్యచరణ ప్రకటించవలసి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పూజ మంజుల నందిని ఆరాధ్య జాయ్ మౌనిక కల్పన మల్లేశ్వరి విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఎస్పీ రాష్ట్ర నాయకులు డాక్టర్ యేకుల రాజారావు

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో చేరిన డాక్టర్ యేకుల రాజారావు

దేవరకొండ జనవరి 05 వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఎస్పీ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు, బీఎస్పీ ఈసీ మెంబర్ , బీఎస్పీ రాష్ట్ర నాయకులు, రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ , బహుజన మేధావి డాక్టర్ యేకుల రాజారావు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ దేయంగా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విధానాలను మహాపురుషుల ఆశయాలను కొనసాగిస్తున్న మరియు బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి లక్ష్యంగా ఆకాంక్షల కనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం అదేవిధంగా దేవరకొండ నియోజకవర్గం లో ఎమ్మెల్యే బాలునాయక్ అమలు చేస్తున్న ప్రజా పాలన కు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి పట్టణంలో ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి డాక్టర్ ఏకుల రాజారావుని కాంగ్రెస్ పార్టీలో కి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ పిఎసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి ,నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరజ్ ఖాన్, కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకటేష్ చౌహన్, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్



ఉపాధ్యక్షుడు ఏ కుల సురేష్ మాజీ సర్పంచులు శ్రీనివాస్ గౌడ్ , రవి , శ్రీరాములు ఉప సర్పంచ్ గంధం సురేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిని చంద్రమౌళి, వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవరకొండ లయన్స్ క్లబ్ కు అవార్డుల పంట

**పది అవార్డులు పొందిన దేవరకొండ లయన్స్ క్లబ్**

**బెస్ట్ రీజినల్ క్లబ్ అవార్డుతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన దేవరకొండ లయన్స్ క్లబ్**

**దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ**





దేవరకొండ జనవరి 05 వార్త మిర్రర్ : అత్యుత్తమ సేవలు తోపాటు అన్ని రంగాలలో దేవరకొండ లయన్స్ క్లబ్ ను నిలబెడుతూ విద్యా వైద్య ఆరోగ్య సామాజిక రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ రీజియన్ లోనే బెస్ట్ క్లబ్ గా అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. రీజియన్ కాన్ఫరెన్స్ లయన్ గడ్డం ప్రదీప్ కుమార్ ఆర్ సి ఆధ్వర్యంలో నిర్వహించిన రీజియన్ కాన్ఫరెన్స్ ఆదివారం ధర్వేశిపురం నిర్వహించారు. రీజియన్ లోనే దేవరకొండ లయన్స్ క్లబ్ సుదీర్ఘకాలం తర్వాత రీజియన్ లో బెస్ట్ క్లబ్ అవార్డును బహుకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ తనకు సహకరించిన క్లబ్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు అనతి కాలంలోనే దేవరకొండ నుంచి అవార్డులను పొందడం సంతోషంతో పాటు బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. మార్చి 23 వరకు మరెన్నో కార్యక్రమాలు నిర్వహించడానికి తమ క్లబ్బు పనిచేస్తుందని ఆయన తెలిపారు. పేదవారి అవసరాలను గుర్తించి మారుమూల ప్రాంతాలకు సైతం లయన్స్ క్లబ్ వెళ్ళగలిగిందని తమ కాలపరిమితి వరకు మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతి వారిలో సేవ గుణం దాగి ఉంటుందని వారిని వారిలో ఉన్న సేవా గుణాన్ని వెలికి తీసి పేద ప్రజల వైపు మళ్ళించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య ,లయన్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, వనం శ్రీనివాసులు, లకుమారపు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్త మన్నె సుబ్రహ్మణ్యంకు ఘనంగా నివాళులు

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్ 05:ప్రముఖ పారిశ్రామికవేత్త,టిడిపి నాయకుడుస్వర్గీయ మన్నె సుబ్రహ్మణ్యంకు ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం కుషాయిగూడ చక్రిపురం కాలనీలోని శ్రీకృష్ణ కన్వెన్షన్ లో కుటుంబ సభ్యులు నిర్వహించిన మన్నె సుబ్రహ్మణ్యం పెద్దకర్మలో రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు,కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని పుష్పాంజలి సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం మన్నె సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు హాజరై మన్నె సుబ్రహ్మణ్యం చిత్రపటానికి నివాళులర్పించి ఆయనతో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ,మాజీ మంత్రులు మండవ వెంకటేశ్వరరావు,సముద్రాల వేణుగోపాల చారి,ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్,టీటీడీ పాలకమండలి సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి,ఉప్పల్,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు మందముల పరమేశ్వర్ రెడ్డి,వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్,మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,కార్పొరేటర్లు శిరీష సోమశేఖర్ రెడ్డి,బొంతు శ్రీదేవి, పన్నాల దేవేందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావని,తెలుగుదేశం పార్టీ నాయకులు టీజీకే మూర్తి, రాములు యాదవ్,రాంబాబు,నీరుకొండ సతీష్ బాబు, స్థానిక నాయకులు కందాడి అంజిరెడ్డి,సోమశేఖర్ రెడ్డి, సీతారాం రెడ్డి,కాసం మహిపాల్ రెడ్డి,మల్లేష్ వంశరాజ్, కొత్తపల్లి రాంబాబు,కొల్లి లక్ష్మణ కుమార్,పరుచూరి ప్రసాద్, పరుచూరి చలపతిరావు,స్థానిక నాయకులు అభిమానులు పాల్గొని నివాళులు అర్పించారు.



# జాతీయ అవార్డు అందుకున్న దాసరి శ్రావణ్



మందమర్రి, జనవరి 5: వార్త మిర్రర్ ప్రతినిధి : బహుజన సాహిత్య అకాడమీ 8వ తెలంగాణ స్టేట్ కాన్ఫరెన్స్ లో పట్టణానికి చెందిన దాసరి శ్రావణ్ కుమార్ జాతీయ అవార్డు అందుకున్నారు. హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లాల రాధాకృష్ణ, చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా నల్లాల రాధాకృష్ణ మాట్లాడుతూ. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ ప్రజా ఉద్యమ కారులకు, సంఘ సేవకులు, కవులు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు, అవార్డులను అందజేసినట్లు తెలిపారు. అంతేకాకుండా అవార్డు గ్రహీత దాసరి శ్రావణ్ కుమార్, మందమర్రి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా తమ విధులు నిర్వహిస్తూ పట్టణంలో పలు సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డుకు ఎంపిక చేసి అవార్డు ప్రదానం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు నల్లాల రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఎం గౌతం, రాష్ట్ర కమిటీ సభ్యులు బదే వెంకటేష్ లు పాల్గొన్నారు.



## కీసర రజక సంఘం అధ్యక్షుడిగా జూపల్లి అశోక్

కీసర,వార్త మిర్రర్,డిసెంబర్ 05:కీసర గ్రామ రజక సంఘం అధ్యక్షుడిగా జూపల్లి అశోక్ ఎన్నికయ్యారు.రజక సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కీసర గ్రామ అధ్యక్షుడు జూపల్లి అశోక్ అన్నారు.ఆదివారం కీసరలో గ్రామ రజక సంఘం కమిటీని ఎన్నుకున్నారు.రజకులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రజక సంఘం ఉపాధ్యక్షుడిగా జూపల్లి రమేష్ ప్రధాన కార్యదర్శిగా తంగళ్ళపల్లి భవాని శంకర్,జాయింట్ సెక్రటరీగా పిడిశెట్టి శ్రీనివాస్,కోశాధికారిగా జూపల్లి అశోక్, గౌరవ సలహాదారులుగా తంగళ్ళపల్లి కృష్ణ,జూపల్లి సాయిలు, జూపల్లి బిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కీసర రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాధితునికి అండగా నిలిచిన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

మందమర్రి జనవరి 5 వార్త మిర్రర్ : పటానంలోని గాంధీనగర్ చెందిన లాల్ మొహమ్మద్ గొంతు సమస్యతో బాధ పడుతుండగా విషయం తెలుసుకున్న ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సంస్థ సభ్యులు అండగా నిలిచారు.ఆదివారం బాధితుడిని పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజిమొద్దీన్ మాట్లాడారు. బాధితుడు గత కొంత కాలంగా గొంతు సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానికులు సంస్థ సభ్యుల దృష్టికి తీసుకు రావడంతో వెంటనే సొసైటీ సభ్యుల సహకారంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో బాధిత కుటుంబానికి ఏమైనా ఇబ్బందులు వస్తే అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. అంతే కాకుండా పట్టణంలోని పలు కాలనీల ప్రజలు తమ పరిసరాల లో ఉన్న నిరుపేదలు ఏదైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే సంస్థ దృష్టికి తీసుకువస్తే వారికి అండగా నిలిచి సంస్థ తరపున సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు సుద్దాల ప్రభు దేవ్, పట్టణ అధ్యక్షులు నంది పాట రాజ్ కుమార్,ప్రధాన కార్యదర్శి గాండ్ల సంజీవ్, రాజు, ఉదారి కుమార్ లు పాల్గొన్నారు



## ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పరామర్శ

మందమర్రి జనవరి 5: వార్త మిర్రర్ ప్రతినిధి : బిసి కుల సంఘాల ఐక్యవేదిక పట్టణ నాయకులు గాజుల ప్రతాప్ సతీమణి గాజుల చంద్రకళ ఇటీవల మృతిచెందగా ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు ప్రతాప్ ను పరామర్శించి సంతాపం తెలిపారు.ఆదివారం మృతురాలి దశదిన కార్యక్రమం నిర్వహించగా ఐక్య వేదిక నాయకులు హాజరై మృతురాలి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపి మనో ధైర్యాన్ని కలిగి ఉండాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పెద్దపెల్లి సత్యనారాయణ, ముల్కల్ల రాజేంద్రప్రసాద్, వాసాల సాగర్, రామటెంకి దుర్గారాజ్, జంజీరాల వెంకటేష్, నీలం శ్రీనివాస్, బండారి సత్యనారాయణ, రాజు లు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలుచేయాలి

### బీసీ రిజర్వేషన్లను పెంచి స్థానిక ఎన్నికలను నిర్వహించాలి

### బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్రకార్యదర్శి జక్కలి రాజు యాదవ్



సంస్థాన్ నారాయణపూర్ జనవరి 5:( వార్త మిర్రర్) : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన, కుటుంబ సర్వే పేరిట రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురి చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను పెంచి ఎన్నికలను నిర్వహించాలి. బీజేపీ ఓబీసీ మోర్చా కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ అన్నారు. కులగణనకు కుటుంబ సర్వేలను వ్యతిరేకించలేదు, కానీ మీరు కుటుంబ సర్వే పేరిట దాదాపు 80 ప్రశ్నలతో వివరాలు సేకరించారు.తెలంగాణ రాష్ట్రం లో కులగణన చేసి దేశానికి రోల్ మోడల్గా నిలుస్తామని మీ పార్టీ పార్లమెంటు నాయకుడు రాహుల్ గాంధీతో చెప్పించారు. కానీ మీరు ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలకు ప్రకటించిన పథకాలు ఏమైనా అమలు చేశారా.తెలంగాణ రాష్ట్రంలోని కులలా విషయాలు తప్ప వేరే విషయాలు చాలా తెలుసుకున్న ప్రభుత్వం నేటికీ ఏ విధంగా వారికి లాభం చేయాలను కుంటున్నారో వివరంగా రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కులగణన, కుటుంబ సర్వే పేరిట ప్రజల్ని తికమక పెట్టి సంఘక్షేమా పథకాలను ఎగవేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.ప్రజల నుంచి సేకరించిన వివరాల ద్వారా తిరిగి ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూరుస్తారో వివరించాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నది.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సకలజనుల సర్వే పేరుతో రాష్ట్ర ప్రజలని వివరాలు సేకరించి సర్వే వివరాలను బహిర్గతం చేయలేదు.ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా చేశారు. ముఖ్యంగా ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడిన కుటుంబాలను ముందుకు తీసుకువెళ్ళడానికి దానికి ప్రామాణికంగా చూసే ఏకైక మార్గమైన రేషన్ కార్డు ను ఇవ్వకపోవడం.అర్హులైన కుటుంబాల సంఖ్యను తగ్గించుకోవడం చేస్తున్నారు.రాష్ట్ర ఖజానాలో లేని నిధులకు గారడీ మాటలతో నెరవేర్చాలనిదొంగ హామీలతో అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు.వరంగల్ లో రాహుల్ గాంధీ తో రైతు డిక్లరేషన్ ప్రకటించారు,కామారెడ్డి లో కర్ణాటక ముఖ్య మంత్రి సిద్దా రామయ్యతో బీసీ డిక్లరేషన్ ప్రకటించారు, హైదారాబాద్ లో ప్రియాంక గాంధీ తో యూత్ డిక్లరేషన్ ప్రకటించారు అమలు చేయాలి .ఎన్నికల్లో భాగంగా తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీ లతోపాటు ఇచ్చిన ప్రతి హామీని ప్రజల ముందు ఉంచుతము వాటి అమలు పరుచుటకు కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం చేయడంలో భారతీయ జనతా పార్టీ ముందుంటుంది అని అన్నారు.





## ద్వాదశ దినకర్మకి హాజరైన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి టాస్క్ సి.ఓ.ఓ...సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి తలకొండపల్లి జనవరి 5 వార్త మిర్రర్ ప్రతినిధి:-తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి సోదరుడు కీ.శే.నరేందర్ రెడ్డి ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి హాజరైన టాస్క్ - సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కీ.శే.డోకూరి నరేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డితో పాటు మాజీ సర్పంచులు వెంకట్రాం రెడ్డి,శ్యాంసుందర్ రెడ్డి,నరేందర్ గౌడ్,రచ్చ శ్రీరాములు,మాజీ అధ్యక్షులు మండ్లి రాములు,శ్రీనివాస్ రెడ్డి,యువజన నాయకులు రాజశేఖర్, ఇమ్రాన్ బాబా,సీనియర్ నాయకులు లక్ష్మణ్ నాయక్,దాస్ నాయక్,బాలునాయక్, విజయ్ లతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత ::: బిజెపి రాష్ట్ర నాయకులు.. ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలం ఇప్పపహడ్ గ్రామానికి చెందిన బైండ్ల లక్ష్మయ్య, ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రస్తుతం ఉస్మానియా ఆసుపత్రి హైదరాబాద్ లో చికిత్స పొందుతున్నారు.ఈ సమాచారాన్ని గ్రామ బిజెపి నాయకులు కానుగుల బుచ్చయ్య,దుబ్బ రాములు, నారన్ సుందర్ రెడ్డి,కొండా రమేష్, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి గారికి తెలియజేశారు,ఆయన వెంటనే స్పందించి ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం రూ"5000 పంపించారు,గ్రామ బిజెపి అధ్యక్షుడు రాములు మాదిగ ద్వారా బాధితుడు బైండ్ల లక్ష్మయ్య కు అందించారు.బాధితుని కుటుంబ సభ్యులు ధైర్య పడవద్దు అండగా నేనుంటాను అని భరోసాని ఇచ్చారు. ఏ అవసరం వచ్చినా నాకు తెలియజేయమని ముచ్చర్ల జనార్దన్ రెడ్డి తెలియజేశారు.



## శబరిమలై బయలుదేరుతున్న అయ్యప్ప స్వాములు

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 5:( వార్త మిర్రర్) : నారాయణపురం మండల కేంద్రంలో 41 రోజులు దీక్ష ముగించుకుని, ఐలయ్య గురుస్వామి, జంగయ్య గురుస్వామి, బాలరాజు గురుస్వామి, ఆధ్వర్యంలో ఇరుముడి పూజ అనంతరం అన్న ప్రసాద వితరణ అనంతరం అయ్యప్ప స్వాములు సన్నిధానం నుండిశబరికి ఇరుముడి తో బయలుదేరారు. అంతకుముందు వివిధ పార్టీలకు చెందిన నాయకులు సన్నిధానం సందర్శించినారుఈ సందర్భంగా పూజా కార్యక్రమంలలో గురుస్వాములు సోమనబోయిన ఐలయ్య యాదవ్, చిలువేరు జంగయ్య, బాలగొని బాలరాజు గౌడ్, దూసరి వెంకటేష్ గౌడ్,గవ్వల జంగయ్య, చిలివేరు యాదయ్య, స్వామి చిలివేరు సాయి బాబా, ఏపూరి మహేష్, బొమ్మగోని రఘు, బచ్చనగోని కిరణ్ యాదవ్, అరుణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతో యాదవులు అభివృద్ధి సాధించాలి

### టీఎస్ఎస్జిడి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బాలరాజు యాదవ్





మిర్యాలగూడ జనవరి 5:-(వార్తమిర్రర్) : ఐక్యతతో యాదవులు రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని స్టేట్ షీప్స్ అండ్ గోట్స్ డెవోలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ పిలుపునిచ్చారు. అఖిలభారత యాదవ సంఘం మిర్యాలగూడ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 క్యాలెండరును యాదవ రాష్ట్ర విద్యావంతుల వేదిక కోఆర్డినేటర్ డాక్టర్ రమాదేవి వెంకట్ యాదవ్ తో కలిసి ఆదివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఎవరికీ నష్టం చేయని జాతి యాదవులదని, జాతి సమగ్రతకు విద్య, రాజకీయ ఆర్థిక చైతన్యం ఎంతో ముఖ్యమన్నారు. ఆ దిశగా తన వంతు సహకారం అందిస్తానన్నారు.టీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం భవన నిర్మాణానికి పది లక్షలు సాయం చేసేందుకు నల్గొండ ఎంపీ రఘువీర్‌రెడ్డిని కోరినట్లు పేర్కొన్నారు. వివిధ రంగాలలో ప్రాముఖ్యత చాటుతున్న యాదవ్ కులస్తుల వివరాలు సేకరించి 20 ఏండ్లుగా యాదవ సంఘం క్యాలెండరు రూపకర్త జంగా లక్ష్మణ్ యాదవ్ ని అభినందించారు. కార్యక్రమంలో పట్టణ యాదవ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కట్ట శ్రీనివాస్ యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, దారం మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ చిమట మదార్, మాజీ జడ్పీటీసీ మట్టపల్లి సైదులు యాదవ్, కౌన్సిలర్లు మలగం రమేష్, చల్ల నాగమ్మ వెంకన్నయాదవ్ డీబీఆర్ యాదవ్, కృష్ణ, బిక్షం, పెద్దిబోయిన వెంకటరమణ. చిర్ర మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.



## వాసవి క్లబ్స్ గెట్ టూ గేదర్

మిర్యాలగూడ , జనవరి 5:- (వార్తమిర్రర్) : మిర్యాలగూడ వాసవీ క్లబ్స్, గ్రేటర్ రీజియన్ 2025 చైర్మన్ వెచ్చా సతీష్ ఆదివారం గెట్ టూ గెదర్ కార్యక్రమం స్థానిక వా సవీ కన్యక పరమేశ్వరి గుడిలో నిర్వహించారు. అదే విధంగా ఛైర్మన్ కుమారుడు పుట్టి న రోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రములో. ఐపీసి మిరియాల క్షత్రయ, ఛార్టర్డ్ ప్రెసి డెంట్ లకుమారపు పాండురంగయ్య, జోన్ చైర్మన్ రేపాల శ్రీనివాస్, రాయపూడి భవాని, ఉమశేఖర్,2025 గ్రేటర్ క్లబ్ అధ్యక్షుడు మంచు కొండ శ్రీనివాస్, కర్నాటి శ్రీను, జనార్ధన్,ఇతర క్లబ్ సభ్యులు ఐపిసి డిస్ట్రిక్ట్ ఆఫీసర్, వూ టుకురి శ్రీనివాస్,పాల్గొని రీజియన్ చైర్మన్ సతీష్ కు శుభకాంక్షలు తెలిపి సన్మానించారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ 20వ వార్షికోత్సవ వేడుకలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 5 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలో ఆదివారం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ 20వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేసి లబ్దిదారులను గుర్తించి అర్హులైన వారికి ఇవ్వాలి

### ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడాలి
### సీపీఎం నేతలు మల్లేష్, వెంకటేశ్వర్లు




మిర్యాలగూడ జనవరి 5:-(వార్తమిర్రర్) : మిర్యాలగూడ మండలంలోని వివిధ గ్రామాలలో అసంపూర్తిగా నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల మరమ్మతులు పూర్తి చేసి అర్హులైన లబ్దిదారులను గుర్తించి వెంటనే పంపిణి చేయాలనీ మిర్యాలగూడ మండలం ఆలగడప, కొత్తగూడెం, లావుడి తండాలో అసంపూర్తిగా ఉన్నటువంటి డబుల్ బెడ్ రూం ఇండ్లను సిపిఎం బృందం పరిశీలించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అర్హులైన వారికి నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తామన్న హామీ అమలులో డబుల్ బెడ్ రూం ఇండ్లు పూర్తిస్థాయిలో నిర్మించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లను వెంటనే నిర్మాణాన్ని పూర్తిచేసి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి వారికి ఇవ్వాలని 90 శాతం పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే అర్హులైన వారిని ఎంపిక చేసి వారికి ఇండ్లు ఇవ్వాలన్నారు ప్రభుత్వాలు ఇండ్లు ఇస్తారని నిరుపేద కుటుంబాలు పది సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్నారని అన్నారు వెంటనే అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని వారికి స్థలాన్ని కేటాయించాలని కోరారు ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా రాజకీయాలకతీతంగా వెంటనే పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులైన వారికి ఇవ్వకపోతే పెద్ద ఎత్తున సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.రవినాయక్, మండల నాయకులు గూడా నాగేంద్ర ప్రసాద్, గోవిందరెడ్డి, కోన్రెడ్డి వెంకటరెడ్డి, శాఖ కార్యదర్శి పట్టేటి వెంకటయ్య, బాచబోయిన పాపయ్య, గండేలా శ్రీను, నారాయణ, పూసపాటి సైదులు, జిట్టాంగి సైదులు, ఇమామ్ పాల్గొన్నారు

## రాయదుర్గం సగర సంఘం అధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన బాలరాజ్ సాగర్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : రాయదుర్గ సగర సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా రెండోసారి అధ్యక్షునిగా ఎన్నికైన బాలరాజ్ సాగర్, ప్రధాన కార్యదర్శిగా. రవీందర్ సాగర, కోశాధికారి.యాదగిరి సాగర, రాజశేఖర్ సాగర, ఉపాధ్యక్షులు రాముసాగర్, ను ఎన్నుకోవడం జరిగింది అనంతరం అధ్యక్షులు బాలరాజ్ సాగర్ మాట్లాడుతూ రెండోసారి ఏకగ్రీవంగా అధ్యక్షునిగా అవకాశం ఇచ్చినందుకు సంఘ పెద్దలకు సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సగర సంఘం అభివృద్ధికి మన సగర జాతికి ఎప్పటికీ రుణపడి సేవా భావంతో పనిచేస్తానని తెలిపారు

# ప్రజల భాగస్వామ్యంతోనే రాజ్యాంగ పరిరక్షణ

### కేవీన్ పిఎస్
### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అభినవ్




మిర్యాలగూడ జనవరి 5:-( వార్త మిర్రర్) : ప్రజాస్వామ్యంలో ప్రజలభాగస్వామ్యం లేకుండాప్రభుత్వాలు గానీ పాలకులు గానీ రాజ్యాంగం పట్ల విధేయత కలిగి ఉండలేరని కుల నిర్మూలన పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూరం అభినవ్ అన్నారు. ఆదివారం జన విజ్ఞాన వేదిక, ప్రోగ్రెసివ్, సమూహ రైటర్స్ ఫోరం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సామాజికవేత్త డాక్టర్ జె.రాజు అధ్యక్షతన 75 ఏళ్ల భారత రాజ్యాంగం సవాళ్లు అనే అంశంపై చర్చా వేదిక ఆదివారం స్థానిక మిర్యాలగూడలోని మహాత్మా జ్యోతిరావు ఫూలే బీసీ భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎన్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి అభినవ్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అర్థం చేసుకునే విధానంలో మనిషి మనిషికి తేడాలున్నాయని సరైన విధానంలో ఆలోచించినట్లయితే రాజ్యాంగం అందరికీ సమన్యాయాన్ని కల్పించిందని అన్నారు. జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ మువ్వా రామారావు మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు పోస్టులు పెడుతున్నారని రాజ్యాంగాన్ని చదివి అర్థం చేసుకున్నట్లయితే రాజ్యాంగ విలువలు తెలుస్తాయని సరైన అవగాహన లేకుండా పోస్టులు పెట్టడం తగదన్నారు. విద్యావంతుల వేదిక అంబటి నాగయ్య మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి పార్లమెంటుకు సమర్పించేటప్పుడు భారతదేశ ప్రజలమైన మేము తమకు తాముగా రాజ్యాంగాన్ని సమర్పించుకుంటున్నామని అనడంలోనే ప్రజాస్వామ్యం నిమిడి ఉందని అన్నారు. కార్యక్రమంలో సమూహ రైటర్స్ ఫోరం ఉమ్మడి జిల్లా కన్వీనర్ కస్తూరి ప్రభాకర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, భారత్ బచావో జిల్లా అధ్యక్షులు ఉదయ, కుల వివక్షత పోరాట సమితి నాయకులు రెమడాల పరశురాం, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, జె.కొండల్రెడ్డి, కోల శ్రీనివాస్, డిటిఎఫ్ గణేష్, మైనార్టీ నాయకులు మౌజం హుస్సేన్, డాక్టర్ సాహితీ, అరుణ, సుజాత, హరికృష్ణ పాల్గొన్నారు



## కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన అనూష కి సన్మానం

ఆమనగల్ జనవరి 5 వార్త మిర్రర్ : ఉప్పల చారిటబుల్ ట్రస్టు సహకారంతో కానిస్టేబుల్ ఫిజికల్ ట్రైనింగ్ పొంది నా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన సంగనామని అనూష తండ్రి జంగయ్య కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన సందర్భంగా తలకొండపల్లి జెడ్పిటిసి మాజీ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన అనూష అనే అమ్మాయికి వెంకటేష్ భార్య మంజుల తో కలిసి సన్మానించడం జరిగింది

# సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించాలి

## ఆరు గారెంటీలు అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

## విలేకరుల సమావేశంలో జూలకంటి



మిర్యాలగూడ జనవరి 5:-(వార్తమిర్రర్) : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న సంక్షేమ పథకాలు షరతులు, కోతలు లేకుండా అర్హులైన పేదలందరికీ అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి రైతు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు, భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా ఏటా రూ.12 వేలు, రేషన్ కార్డు లేని నిరుపేదలకు రేషన్ కార్డులు అందిస్తామని ప్రభుత్వ ప్రకటించిందని తెలిపారు. రైతు భరోసా కింద 15 వేల రూపాయలు ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని కానీ రూ.12 వేలు ఇస్తామనడం సరికాదు అన్నారు. ఇప్పుడు ఇచ్చే మాటలు ప్రకారమైన కచ్చితంగా జనవరి 26 నుండి అర్హులైన లబ్ధిదారులకు ఈ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ పథకాల అమలు కోసం షరతులు పెట్టకూడదని ఎలాంటి కోతలు లేకుండా అందరికీ పథకాలు అందే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా గతంలో పెండింగ్లో ఉన్న రుణమాఫీ కూడా వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇవ్వాల్సిన బోనస్ కూడా వారి ఖాతాలో జమ చేయాలని కోరారు. ఎంతోమంది పేదలు ఇళ్లస్థలాలు, ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని వెంటనే వీరందరికీ సొంత ఇంటి కల నెరవేరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు శిధిలావస్థలో ఉన్నాయని, వాటిని వెంటనే మనమత్తులు చేసి, అక్కడ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలను గుర్తించి వెంటనే వారికి పంపిణీ చేయాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వివక్ష చూపకూడదని పార్టీలకతీతంగా, నిష్పక్షపాతంగా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. మహిళలకు రూ.2,500 ఇవ్వాలని, బస్సుల సంఖ్య పెంచాలని, పెన్షన్ కూడా నాలుగు వేలకు పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పేదలకు అన్యాయం చేస్తే ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరెపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రవినాయక్, శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, రేమిడాల పరశురాములు, రొండి శ్రీనివాస్, చౌగాని సీతారాములు, బావండ్ల పాండు, జాతంగి సైదులు, కోడి రెక్క మల్లయ్య, పిల్లుట్ల సైదులు, శ్రీనివాస్రెడ్డి, చౌగాని వెంకన్న, కోటిరెడ్డి, రామకృష్ణ, సైదులు, లింగయ్య, రాంరెడ్డి, సైదానాయక్ పాల్గొన్నారు.




## సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలి

### మహిళ భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి: కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు మరియు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ ఈ రోజు భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.




## రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు ఆహ్వానం

ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్) : తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ప్రోత్సాహంతో, రాష్ట్ర సగర యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తూ నేడు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ గారికి వారి నివాసంలో కలిసి ఆహ్వానించిన, రాష్ట్ర ఉపాధ్యక్షులు, పూర్వ యువజన సంఘం అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సగర, రాష్ట్ర యువజన అధ్యక్షులు మర్క సురేష్ సగర, ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర మరియు కోశాధికారి సాయి గణేష్ సగర..

## పద్మాక్షి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న బిజెపి జిల్లా నాయకులు డా, నాతి మల్లేష్ గౌడ్

### కాకతీయ రాజుల ఇలవేల్పు ఆరాధ్య దైవం పద్మక్షమ్మ



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : వరంగల్ లోని పద్మాక్షి ఆలయంలో కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన, బిజెపి జిల్లా నాయకులు డా, నాతి మల్లేష్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 12వ శతాబ్దానికి చెందిన ఒక పురాతన దేవాలయం ఈ ఆలయంలోని ప్రధాన దైవం పద్మాక్షి అమ్మవారు, కాకతీయ రాజుల ఇలవేల్పు వారికి ఆరాధ్య దైవం పద్మాక్షమ్మని అన్నారు పదవ శతాబ్ద కాలంలో ప్రతాపరుద్రుడు 1000 స్తంభాల గుడి నిర్మాణం కంటే ముందే పద్మాక్షి గుడిని నిర్మించారని ఇక్కడ తెలుపుతారు, ఈ ఆలయం హిందూ జైన సంస్కృతుల కలయికతో వైవిధ్యాన్ని కనబరుస్తూ చూపర్లను విస్మయానికి గురిచేస్తుందని అన్నారు మతపరమైన ప్రకృతి సంబంధించిన, శిల్పకలతో పర్యాటకులను ఆకర్షిస్తుందని అన్నారు



## సగర యూత్ క్రికెట్ క్రీడాకారులకు క్రీడ టీ-షర్ట్‌ల పంపిణీ

### తెలంగాణ సగర యూత్ క్రికెట్ టోర్నమెంట్ ని విజయవంతం చేయాలి-దుర్గాప్రసాద్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : తెలంగాణ సాగర సంఘం ఆధ్వర్యంలో 07-01-2025 తేదిన జరిగే తెలంగాణ సాగర యూత్ క్రికెట్ టోర్నమెంట్ 2025 క్రీడాకారులకు దేశెట్టి దుర్గప్రసాద్ సాగర్ చిత్రంగల టి- షర్ట్ లను క్రీడాకారులకు పంపిణీ చేసిన దుర్గాప్రసాద్ సాగర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని, తెలంగాణ సగర యూత్ క్రికెట్ టోర్నమెంట్స్ ని విజయవంతం చేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో అతినారపు తిరుపతయ్య, వేముల లింగస్వామి, దేశెట్టి జనార్ధన్, దేశెట్టి వెంకటస్వామి, అతినారపు బాబు,ఆవుల సాయి, చీర్ల సైదుబాబు, ఆవుల వెంకటేష్, దేశెట్టి శ్రీను పాల్గొన్నారు



## వేణు గౌడ్ స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న శక్తి ఇన్ఫ్రా డెవలపర్స్ టీం సభ్యులు

హయత్ నగర్ వార్త మిర్రర్ (ప్రతినిధి గణేష్ సాగర్) : హయత్ నగర్ లో వేణు గౌడ్ స్వామి ఇరుముడి కార్యక్రమంలో అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న శక్తి ఇన్ఫ్రా డెవలపర్స్ టీం సభ్యులు ఈ సందర్భంగా బోడ వెంకటరమణ గౌడ్ మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష భక్తిశ్రద్ధలతో నియమ నిబంధనలతో దీక్ష చేసిన వారికి అయ్యప్ప ఆశీస్సులు, సంకల్పాలు, కోరుకున్న కోరికలు నెరవేరుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో శక్తి ఇన్ఫ్రా టీం సభ్యులు పాల్గొన్నారు

# గురుకుల విద్యార్థుల ప్రయోజనాలే ముఖ్యం

### ఆర్థిక ఇబ్బందులున్నా కాస్మెటిక్ చార్జీలు పెంచాం: భట్టి

బీబీనగర్, జనవరి 5 : వసతి గృహాల్లోని విద్యార్థుల ప్రయోజనాలే ముఖ్యమని, అందుకే ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి కాస్మెటిక్ చార్జీలు పెంచామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఎస్సీ, బీసీ గురుకుల బాలికల పాఠశాలలను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వసతి గృహాల్లోని వంట గదుల్లోకి వెళ్లి విద్యార్థుల కోసం సిద్ధం చేసిన వంటకాలను పరిశీలించి డైనింగ్ హాల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటించారు. వసతి గృహాల్లో శుభ్రత, భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా? అని ఆరా తీశారు.

# నేడు ఏసీబీ ముందుకు కేటీఆర్!

నిబంధనలకు విరుద్ధంగా, కేబినెట్ ఆమోదం లేకుండానే కేటీఆర్ ఆదేశాలతో అధికారులు పలు దఫాల్లో రూ. 54.88 కోట్లు చెల్లించారనేది ప్రధాన ఆరోపణ. దీనిపై పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ ఫిర్యాదుతో ఏసీబీ గతేడాది డిసెంబర్ 19న ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో కేటీఆర్‌ను ఏ-1గా, ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్‌ను ఏ-2గా, హెచ్ఎండీఏ మాజీ సీఈ బీఎల్ఎన్ రెడ్డిని ఏ-3గా చేర్చింది. ఇప్పటికే సేకరించిన పత్రాల ఆధారంగా కేటీఆర్‌ను ప్రశ్నించనుంది. మరోవైపు ఏసీబీ కేసు ఆధారంగా ఇప్పటికే ఈసీఐఆర్ నమోదు చేసిన ఈడీ.. ఈ నెల 7న విచారణకు రావాలంటూ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది. అయితే ఈడీ కేసులో ఏ-1గా ఉన్న బీఎల్ఎన్ రెడ్డి, అర్వింద్‌కుమార్ విచారణకు హాజరయ్యేందుకు మరికొంత సమయం కావాలని కోరగా అంగీకరించిన ఈడీ వారిద్దరికీ మళ్లీ సమన్లు జారీ చేసింది. ఈ నెల 8న బీఎల్ఎన్ రెడ్డిని, 9న అర్వింద్‌కుమార్‌ను హాజరుకావాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో మంగళవారం ఈడీ ఎదుట విచారణకు హాజరుకావాల్సిన కేటీఆర్ సైతం వారి బాటలోనే మరికొంత సమయం అడుగుతారా లేదా అనేది వేచిచూడాల్సి ఉంది.



## ఎంజెఏ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులుగా కాయితి శంకర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 05: కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్‌లో ఆదివారం ఎం జె ఏ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాయికల్ పట్టనానికి చెందిన కాయితి శంకర్ ను ఎం జె ఏ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాయితి శంకర్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో భాధ్యత పెట్టినందుకు ఎం జె ఏ జర్నలిస్ట్ అసోసియేషన్ కొరకు జగిత్యాల జిల్లాలో తనవంతు కృషిచేస్తానని తెలిపారు.

## ఈ నెల 10 న వచ్చే వైకుంఠ ఏకాదశిని సాధారణ సెలవుగా ప్రకటించాలి

### టి.వై.ఎం.ఎస్.ఈ.యు రాష్ట్ర శాఖ పక్షాన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 5 : హైందవ సాంప్రదాయంలో సాధారణంగా సంక్రాంతి మినహా పండుగలన్నీ చాంద్రమానం ప్రకారం చేసుకుంటామని వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని మాత్రం సూర్య గమనం ఆధారంగా నిర్ణయిస్తారని, సూర్యుడు ధనూ రాశిలో ప్రవేశించిన నాటినుంచి ధనుర్మాసం మొదల వుతుందని, ధనుర్మాసంలో వచ్చే శుక్ల ఏకాదశిని వైకుం ఠ ఏకాదశి అని అంటారని ఇది కొన్ని సందర్భాల్లో మార్గశిర మాసంలో, కొన్నిసార్లు పుష్యమాసంలో వస్తుందని, ఇదే రోజు శ్రీ మహావిష్ణువు వైకుంఠ ఉత్తర ద్వారం నుంచి ముక్కోటి దేవతలకు దివ్యదర్శనం అనుగ్రహించాడని పురాణ కథనాలున్నాయని, అందుకే వైకుంఠ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అని కూడా పిలుస్తారని ఈ పర్వ దినం వేకువ జామున వైష్ణవ శైవ క్షేత్రాలలో భక్తులు ఉత్తర ద్వారం నుంచి దేవుడిని దర్శించుకుంటారని ఇది హిందువులకు అన్ని పండుగల మాదిరిగా నే అత్యంత పవిత్రమైన భక్తి శ్రద్ధలతో జరుపునే పండుగ అని రాష్ట్ర దేశ వ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు ఏకాదశి ఉపవాసం పాటిస్తూ ఘనంగా ఈ పండుగ జరుపుకుంటారని ప్రతీ సంవత్సరం వచ్చే ఇంత పవిత్రమైన పండుగ ను రాష్ట్ర ప్రభుత్వ సాధారణ సెలవు గా ప్రకటించాలని తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వినతిపత్రం సమర్పించినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.



## గుడికోట నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 5 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని గుడికోట ఆవరణలో ఆదివారం అన్ని కుల సంఘాల...యువజన సంఘాల...పుర ప్రముఖుల సమావేశం మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అధ్యక్షతన జరిగింది. ఇందులో గుడికోట నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అద్యక్షులుగా మచ్చ శ్రీధర్, ఉపాధ్యక్షులుగా ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మంతెన మహేంధర్ రెడ్డి, కోశాధికారిగా సాంబారు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా సంకోజి అశోక్, కార్యవర్గ సభ్యులుగా మహేందర్ బాబు, బన్న సంజీవ్, నెరెళ్ళ వినోద్, బోదసు నవీన్, శ్రీగద్దె సుమన్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తురగ రాజరెడ్డి, మచ్చ నారాయణ, ఎద్దండి భూమారెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## వీరశైవ లింగాయతులకు అన్ని విధాల అండగా ఉంటా: ఎమ్మెల్యే బండారి

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్ 05:కాప్రా వీరశైవ లింగాయతులకు అన్ని విధాల అండగా ఉంటానని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గారు అన్నారు. ఆదివారం కమలానగర్ లోని సహస్ర లింగేశ్వర ఆలయంలో ఏర్పాటుచేసిన నూతన కాలమాని ఆవిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతన కాలమానిని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరశైవులు ఎదుర్కొంటున్న సమస్యలు ఆయనకు తెలుసునన్నారు.వీరశైవ లింగాయతులకు అన్ని విధాలా అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జరిపోతుల ప్రభుదాస్,బొంతు శ్రీదేవి యాదవ్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు,సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి, గుండారపు శ్రీనివాస్ రెడ్డి,పావని,నాయకులు కాసం మహిపాల్ రెడ్డి,కన్నెబోయిన రమేష్ యాదవ్,బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పెద్ది నాగరాజు గుప్తా,శివ,సిసిఎస్ అధ్యక్షుడు పద్మా రెడ్డి,వీరశైవ సమాజం గౌరవ అధ్యక్షులు యావపురం విశ్వనాథం, అధ్యక్షులు ప్యాట జ్ఞానేశ్వర్,ప్రధాన కార్యదర్శి గంగా ఈశ్వరయ్య,కోశాధికారి కత్తి శివ,సభ్యులు బండే గౌడ, బాలరాజు,కరచర్ల రాజు, సిద్దేశ్వర్,మస్కరి శివ,మటమ్ శివ, గిరిజాపతి, బసవరాజ్, రాజేశ్వర్, జగదీష్, సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.